క్లుప్తంగా

తెలుగు పండిత్‌కు సన్మానం



పెంటయ్యను సన్మానిస్తున్న ఎంఈఓ

నర్సాపూర్: తన విధులు నిర్వర్తిస్తూనే పద్యాలు రాయడం అభినందనీయమని ఎంఈఓ తారా సింగ్ చెప్పారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండలంలోని చిన్నచింతకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడు పెంటయ్యను ఎంఈఓ సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పెంటయ్య తెలుగు పండితుడిగా పనిచేస్తూ 150 పద్యాలు రాశాడని అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌పీలు శేకర్, రవిరామశర్మ, భైరవరెడ్డి పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంగా రాములు



రాములును అభినందిస్తున్న మహిళ సమైక్య అధ్యక్షురాలు సౌజన్య, సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండల మహిళ సమైక్య ఐకేపీ ఏపీఎంగా రాములు నియామకం అయ్యారు. ఇక్కడ పనిచేసిన లక్ష్మినారాయణ కొల్చారం మండల ఐకేపీ ఏపీఎంగా బదిలీపై వెళ్లారు. రామాయంపేటలో పనిచేస్తున్న ఐకేపీ ఏపీఎం రాములు చిన్నశంకరంపేటలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాములును మహిళ సమైక మండల అధ్యక్షురాలు సౌజన్య, మహిళ సమైక్య సభ్యులు కలిసి అభినందించారు.

మాతృశక్తి ఆధ్వర్యంలో కుంకుమార్చన



కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

రామాయంపేట(మెదక్): వీహెచ్‌పీ అనుబంధ సంస్థ మాతృశక్తి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వైశ్యభవన్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతం, కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. హైకోర్టు న్యాయవాది మౌనిక వ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, జిల్లా సంఘటనా కార్యదర్శి పుట్టి మల్లేశం,, జిల్లా మాతృశక్తి అధ్యక్షురాలు అనంతలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి తహసీల్దార్‌గా గ్రేసిబాయి



చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి తహసీల్దార్‌గా గ్రేసిబాయి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఆమె నార్సింగి తహసీల్దార్‌గా నియామకమయ్యారు. ఇక్కడ పనిచేసిన షేక్ కరీం గురువారం పదవీ విరమణ పొందారు. దీంతో నూతన తహసీల్దార్‌ను నియమిస్తు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తనను నేరుగా కలవాలని కోరారు.

పాఠశాలకు మోటారు వితరణ



పాఠశాలకు మోటారును అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): స్థానిక దళితవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం లయన్స్ క్లబ్ స్నేహబంధు ప్రతినిధులు కరెంటు మోటార్‌ను బహూకరించారు. విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు మోటరును అందజేశారు. విద్యార్థులు తాగునీటి సమస్య పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. క్లబ్ ప్రతినిధులను ఎంఈవో ప్రశంసించారు. క్లబ్ ప్రతినిధులు దీప్‌చంద్, దామోదర్‌రావు, శ్రీనివాసరావు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠం

- పుట్టిన గంటలోపే పట్టించాలి
- ఘనంగా వారోత్సవాలు
- గర్భిణులు బాలింతలకు అవగాహన



చిన్నారులకు అక్షరాభాస్యం చేయిస్తున్న సంతోషిమాత

చిలప్‌చెడ్(నర్సాపూర్): తల్లి పాలే బిడ్డకు శ్రేష్ఠమని, పుట్టిన గంటలోనే శిశువుకు తల్లి పాలు తాగించాలని చిలప్‌చెడ్ మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. శుక్రవారం ఆమె చిలప్‌చెడ్ మండలం సామ్లా తండాలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసనతో పాటు, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అదేవిధంగా పాలు పట్టే విధానాల గురించి తల్లులకు అవగాహన కల్పించామన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్): తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని 3వ అంగన్వాడీ కేంద్రం పరిధిలోని చిన్నారుల తల్లులను కలిసి తల్లిపాల ప్రముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగరాణి, ఆశ వర్కర్లు ఉన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి

శివ్వంపేట(నర్సాపూర్): అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పని సరిగా పట్టించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంతోష అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శివ్వంపేటలోని అంగన్‌వాడి కేంద్రం-2 లో గర్భిణిలకు పుట్టబోయే బిడ్డ కోసం పాటించాల్సిన తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

తల్లిపాల వారోత్సవాలు

రామాయంపేట(మెదక్): మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఒకటి నుంచి ఈనెల ఏడవ తేదీ ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. తల్లిపాల విషయమై గర్భిణిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లతోపాటు ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తున్న సూపర్ వైజర్ సంతోష

నాణ్యమైన హిందీ బోధన అందించాలి

మండల విద్యాధికారి విఠల్



హిందీ ఉపాధ్యాయులతో ఎంఈఓ విఠల్

చిలప్‌చెడ్(నర్సాపూర్): మన జాతీయ భాష హిందీ అని, ఈ భాషను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకోవాలని చిలప్‌చెడ్ మండల విద్యాధికారి విఠల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాలలో చిలప్‌చెడ్, కొడిపల్లి మండల హిందీ ఉపాధ్యాయులకు హిందీ భాషపై కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. విద్యార్థులకు సులభ పద్ధతిలో అర్థమయ్యే విధంగా బోధించాలని కోరారు. ప్రతి విద్యార్థి హిందీ మాట్లాడడంతో పాటు, చదివి, రాసే విధంగా తయారవ్వాలని చెప్పారు.

ఎంఈఓగా సీతారాం బాధ్యతల స్వీకరణ



సీతారాం

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి మండల విద్యాధికారిగా మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సీతారాంను నియమిస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఈఓగా పనిచేసిన యాదగిరి పదవీ విరమణ పొందడంతో సీతారాంను నియమించారు. దీంతో శుక్రవారం మండల వనరుల కేంద్రంలో సీతారాం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు.

సదాశివపల్లిలో డ్రైడే

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లిలో శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాస్ డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటితొట్లు, డ్రమ్ములలో నీటిని తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ రోజులు నీరు వినియోగించకుండా ఉంచితే దోమలు పెరుగుతాయన్నారు. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

బోధన నైపుణ్యం మెరుగుపడాలి

మనోహరాబాద్(తూప్రాన్): బోధనా నైపుణ్యం మెరుగుపడాలని కాళ్లకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నర్సింగం అన్నారు. శుక్రవారం కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం జరిగింది. శిక్షణకు తూప్రాన్, మనోహరాబాద్, వెల్దుర్తి, మాసాయిపేట మండలాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రారంభ పరీక్ష, కనీస అభ్యసన స్థాయి, కనీస సామర్థ్యాల సాధన, బోధనలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై విషయ నిపుణులు శ్రీధర్, అంజిరెడ్డి వివరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



శీలాంపల్లిలో నిల్వ నీటిని పారబోయిస్తున్న నిత్యానంద్, తదితరులు

జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకుంటూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పౌర సరఫరాల, మండల ప్రత్యేకాధికారి నిత్యానంద్ అన్నారు. శుక్రవారం చిలప్‌చెడ్ మండలం శీలాంపల్లి గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వర్షకాలం సీజన్‌లో ఇంటి ఆవరణలో, ఇంట్లో ఉన్న డ్రమ్ములు, టైర్లు, పాడేసిన కొబ్బరిబొండాలు, ఖాళీ సీసాలు, పాడైన కూలర్లలో నీటి నిల్వ అయ్యేందుకు అవకాశం ఉంటుందని, ఆ నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలన్నారు. అంగన్‌వాడీ చిన్నారులకు పరిశుభ్రమైన వాతావరణంలో వండిన పరిశుభ్రమై భోజనం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

టీచర్లకు ఎంఈఓ ప్రతాప్ రెడ్డి



మాట్లాడుతున్న ఎంఈఓ ప్రతాప్ రెడ్డి

పాపన్నపేట(మెదక్): టీచర్లు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎంఈఓ ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాపన్నపేట, కొత్తపల్లి కాంప్లెక్స్ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. తరగతి గదిలో సోపాన క్రమం అనుసరించి విద్యాబోధన జరగాలని సూచించారు. ప్రతి టీచర్ డిజిటల్ బోర్డులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం మహేశ్వర్, దత్తురెడ్డి, అంజాగౌడ్, మంగ నర్సింలు, పరశురాములు, తులసిరాం ,వీరేశం, సమీర్, దుర్గప్రసాద్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ షాకీర్‌అలీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముసాపేటలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కుండీలు, ఇతర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీటీచర్లు, ఆశావర్కర్లు, గ్రామకార్యదర్శి పాల్గొన్నారు.

◆ కాండం తొలిచే పురుగు నివారణకు చర్యలు

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటలను కాండం తొలిచే పురుగు ఆశించినట్లు మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం మక్కరాజీపేటలోని వరి పంటలను ఏఓ హరిప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వరి చేలకు కాండం తొలిచే పురుగు ఆశించినట్లు నివారణ చర్యలను రైతులకు వివరించారు. ప్రస్తుతం ఎకరా వరి పంటకు 10 కేజీల చొప్పున కార్బోఫ్యురాన్ గుళికలను చల్లాలని రైతులకు సూచించారు.

◆ సీపీఐ మహాసభలు జయప్రదం చేయాలి

నర్సాపూర్: సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నందం కోరారు. శుక్రవారం మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలోని ఓ ఫంక్షన్ హాలులో మహాసభలు జరుగుతాయని తెలిపారు. సభలకు పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఆయన వెంట ఏఐటీయూసి నాయకులు కేశవులు, లక్ష్మణ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

◆ మాజీ కోఆప్షన్ సభుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

శివ్వంపేట(నర్సాపూర్): మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు లాయక్‌ను శుక్రవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి పరామర్శించారు. గుండెకు సంబంధించి చికిత్స చేయించుకున్న లాయక్‌ను దొంతి గ్రామంలోని ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు యాదగౌడ్, మహేందర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, సత్యంగౌడ్, శ్రీశైలం, గోవర్ధన్ పాల్గొన్నారు.

◆ ఐకేపీ ఏపీఎంగా సంగీత

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి మండల ఐకేపీ ఏపీఎంగా సంగీత నియామకం అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించిన సంగమేశ్వర్ బదిలీ కావడంతో సంగారెడ్డి జిల్లా రేగోడ్ మండలం నుండి సంగీత ఇక్కడికి బదిలీపై వచ్చారు. దీంతో మండల సమాఖ్య అధ్యక్షురాలు పుణ్యమ్మ, కార్యదర్శి రాధిక, ఐకేపీ సీసీలు, వీఓఏలు సిబ్బంది స్వాగతం పలికారు.

◆ నూతన ఏపీయంగా అశోక్



ఏపీఎం అశోక్

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట మండల నూతన ఐకేపీ ఏపీఎంగా అశోక్ నియమితులయ్యారు. శుక్రవారం ఆయన ఏపీఎంగా బాధ్యతలు చేపట్టారు. నార్సింగ్ మండలం నుంచి పెద్దశంకరంపేటకు బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన ఏపీఎం గోపాల్ టేక్మాల్ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఏపీఎంను సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు సన్మానించారు.

◆ ఎంపీడీఓగా ప్రశాంత్



ఎంపీడీఓ ప్రశాంత్

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ ఎంపీడీఓగా ప్రశాంత్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. చిలప్‌చెడ్‌కు ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీడీఓగా వ్యవహరించిన కలీముల్లా కొడిపల్లికే వెళ్లిపోయారు.

◆ తడిపొడి చెత్తపై అవగాహన



తూప్రాన్: తడిపొడి చెత్తపై పట్టణంలోని ఆయా వార్డుల్లో మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం వార్డుల్లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగింపు, ముఖ్య కూడళ్లలో బ్లీచింగ్ పౌడర్ తదితర పనులు చేపట్టారు. వార్డుల్లో ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్నా మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే వాటిని పరిష్కారిస్తామని కమిషనర్ గణేశ్‌రెడ్డి తెలిపారు.

నీరు నిల్వ ఉండకుండా చూడాలి

మండల ప్రత్యేక అధికారిణి నీలిమా



నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న పంచాయతీ సిబ్బంది

వెల్దుర్తి(తూప్రాన్): ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారిణి నీలిమా అన్నారు. డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని మంగళపర్తి, మానెపల్లిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమాదేవి, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బందితో కలిసి పలు నివాసాలను పరిశీలించారు. అకాల వర్షాల కారణంగా నీటి నిల్వలతో దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పాత కూలర్లు, తొట్టెలను గమనించి వాటిలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. పాడైన కూలర్లు, పాత టైర్లను పార వేయాలని, నీటితొట్లలో నీటిని ఎప్పటికపుడు శుభ్రం చేయాలని సూచించారు. వీరి వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఉన్నారు.

మోతాదుకు మించి ఎరువులు వాడొద్దు



వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఏఓ

వ్యవసాయాధికారి రాం ప్రసాద్

టేక్మాల్(మెదక్): రైతులు మోతాదుకు మించి ఎరువులను వాడరాదని వ్యవసాయాధికారి రాంప్రసాద్ తెలిపారు. టేక్మాల్ మండలం ఎలకుర్తిలో వరి క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల ఎరువుల యాజమాన్య పద్ధతులు గురించి సలహాలు సూచనలు చేశారు. అందులో భాగంగా రైతులు పంటపై ఆశించే పురుగు ఉధృతి ఎక్కువ ఉంటే మాత్రమే పురుగు మందులు వాడాలన్నారు. రసాయన ఎరువులు పంట అవసరానికి మించి వాడకూడదని తెలిపారు. సహజ ఎరువులతో పాటు యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు పొందుతారని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

ఏఓ స్వప్న



ఆయిల్ పామ్ సాగును పరిశీలిస్తున్న ఏఓ స్వప్న

కౌడిపల్లి(నర్సాపూర్): ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఏఓ స్వప్న తెలిపారు. శుక్రవారం మండలంలోని తునికి దేవుల తండా, మహమ్మద్‌నగర్‌లో పది ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును పరిశీలించారు. రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఓ మట్లాడుతూ.. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందన్నారు. ఒక్కసారి సాగు చేస్తే నాలుగు సంవత్సరాల నుంచి నిరంతరం ఆదాయం వస్తుందన్నారు. రైతులు ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగేళ్ల వరకు అంతర పంటను సైతం సాగు చేయవచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేందర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఫీసర్ మౌనిక, రైతులు కొర్రశ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరిస్థితులకు అనువైన పంటలు వేయాలి



మ్యాప్ చూపుతూ రైతులకు అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ విద్యార్థులు

రైతులకు వ్యవసాయ విద్యార్థుల సూచన

చిలప్‌చెడ్(నర్సాపూర్): పంటసాగులో సరైన జాగ్రత్తలు పాటించి పరిస్థితులకు అనుకూలమైన పంటలు సాగు చేయాలని మల్లారెడ్డి యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు అన్నారు. కేవీకే తునికి శాస్త్రవేత్త డాక్టర్, రవికుమార్ ఆధ్వర్యంలో, వ్యవసాయ విద్యార్థులు గ్రామీణ కృషి అనుభవంలో భాగంగా చిలప్‌చెడ్ మండలంలోని శీలాంపల్లిలో గ్రామీణ విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించారు. గ్రామం, నేలలు, పంటలసాగు, రైతు వాడిన ఎరువులు తదితర వాటి మ్యాప్ వేసి, రైతులకు గ్రామ స్థితి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటసాగులో వస్తున్న నూతన పద్ధతులను ముందుగానే రైతులకు తెలియజేస్తామన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటలకు వచ్చే వ్యాధులు, చీడపీడల గురించి ముందుగానే తెలుసుకోవడం వంటి సూచనలు ఇస్తామన్నారు. రైతులకు అర్థమయ్యేలా సమాచారాన్ని చార్ట్‌లు, పోస్టర్ల రూపంలో అవగాహన కల్పిస్తామన్నారు. తద్వారా రైతులు పంట సాగు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థులు లతాశ్రీ, చందన, భవానీ, దేవిక, అక్షయ, శశ్విక, భావన, అశ్వినికుమారి పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు

కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి



నర్సాపూర్‌లోని పబ్లిక్ టాయిలెట్స్ పరిశీలిస్తున్న కమిషనర్

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో దోమల నిర్మూలనకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు కమిషనర్ శ్రీరాంచరన్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పలు వార్డులలో దోమల నివారణకు, పారిశుద్ధ్యం పనులు చేపట్టామని, ఫాగింగ్ చేయడం, మురికి కాలువలపై బ్లీచింగ్ ఫౌడర్ వేయించామని ఆయన చెప్పారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు. ఇళ్ల వద్ద పూల కుండీలు ఇతర పాత్రలలో వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహ కల్పించామని తెలిపారు. పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రం చేయించినట్లు కమిషనర్ శ్రీరాంచరణ్ రెడ్డి చెప్పారు.

ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి



కౌడిపల్లిలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న మహమ్మద్‌నగర్ గ్రామస్తులు, ఎంపీడీఓ

ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. కౌడిపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రూ. 5 లక్షలతో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం మండలంలోని మహమ్మద్‌నగర్, కన్నారం గ్రామ నాయకులు, లబ్ధిదారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం గురించి ఎంపీడీఓ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 నుంచి 600 ఫీట్లలోపు ఇంటి నిర్మాణం చేపట్టాలని చెప్పారు. ప్రభుత్వం నాలుగు విడతలలో రూ 5 లక్షలు చెల్లిస్తుందన్నారు. లబ్ధిదారులు త్వరగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాలాగౌడ్, రఘు, సత్యాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలతోనే గుర్తింపు

విద్యుత్‌శాఖ ఎస్‌ఈ నారాయణ నాయక్



రమేశ్‌ను సన్మానిస్తున్న విద్యుత్‌శాఖ ఉద్యోగులు

మెదక్ కలెక్టరేట్: ప్రతి ఉద్యోగికి ఉద్యోగ సమయంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ నారాయణ నాయక్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖకు చెందిన ఫోర్‌మెన్ రమేష్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్‌ఈ శంకర్ టెక్నికల్ డీఈ శ్రీనివాస్, ఏడీఈ మోహన్‌బాబు, టీఆర్వీకే యూనియక్ సెక్రెటరి సత్యనారాయణ, మెదక్ డివిజన్ కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.